


శ్రీ వాసిష్ఠ గణపతిముని ఉమా సహస్రము

శ్రీ వాసిష్ఠ గణపతిముని

# ఉమా సహస్రము



## శ్రీ గురు దేవ ప్రార్థన

మాయామేయ కుమారమూర్తివయి ఆత్మానంద నిష్ఠుండవై
శ్రేయస్సాధకమై వెలుంగు అరుణాద్రిన్ నిల్చి - సచ్ఛక్తినీ
మాయాలోకము నిర్వికల్ప శివ సామ్రాజ్యమ్ము నేలించుని ౯
ధ్యేయ బ్రహ్మము నాశ్రయింతు నను నంతేవాసిఁ బాలింపవే.

ఆద్యంతమ్ములు, దేశ కాలములు; భేదా భేదముల్, లేక సద్
విద్యారూపిణియై - మనోవచన సంవేద్యముగా, కెప్పుడున్
విద్యుచ్ఛక్తినిఁబోలి - మానవ తమో విధ్వంసమునఁ జేయుచు ౯
ప్రద్యోతించు భవత్కటాక్షకళికన్ ప్రార్థింతు యోగి ప్రభూ.

ఆనాడాశువులన్ నుతించి ఉపదేశాకారమౌ నక్షర
మ్మెనర్థింపగ '' ఏకము + అక్షరము నీవే వేరుగా వెప్పు స
త్యానందా త్మస్ఫురించుచుందు హృదియందు'' అంచున్ గటాక్షించి ప్ర
జ్ఞాన శ్రీనలరించి ప్రోచినగురుస్వామీ! ధృతిన్ నిల్పుమీ.

రావయ్యా! శివదర్శనమ్మిడి నను ౯ రక్షిపం - ఈ తుచ్ఛమా
యా విద్యా వరణాంతరస్థితుల నిట్లయ్యయ్యొ ఎన్నాళ్ళు వే
రైవర్తింపగలార, మింక రమణేశా! తీయవయ్యా తెరల్
నీవున్ నేను నపారయోగ సరసిన్ గ్రీడింత మేకమ్ముగన్

ఉపనిషదర్థమున్ భగవదుక్తియు, ఇంచుక విన్నదయ్యు శాం
తపడని నామనస్సు - రమణార్యకటాక్ష, మహోపదేశ ల
బ్ధపదవిఁ గన్న దాదిగ అతాంతనితాంత హితాంత రాత్మయు
క్తిపరత ''ఓం నమో భగవతే రమణాయ'' అనున్ ప్రశాంతయై.

అమృత తరంగమౌ భవదపాంగము చందనలేపమానిమే
షమునని జ్యోతిఁజూపగల సాధనమా యరుణాద్రి నీ మహా
సముఖమునన్ గనుంగొనిన సౌఖ్యమె సౌఖ్యము, దానినే ప్రభూ
రమణ మహర్షి! నిల్పుమభిరామ మకామము నక్షరమ్ముగన్.

ఇట్లు పంతుల లక్ష్మీనారాయణ శాస్త్రి





**భగవాన్ శ్రీరమణ మహర్షి**

30-12-1879 14-4-1950

అపార సచ్చిత్ సుఖ వారీ రాసేః
యశ్శోర్మి మాత్రం భువనం సమస్తం ।
గుహాహితం తం రమణం గభీరం
చింతా విహీనం హృది చింతయామి ॥



కావ్యకంఠ వాసిష్ఠ గణపతి ముని

17-11-1878 25-7-1936

ఓంకార వదనం వంద్యాం
కవీనాం ఆదిమం కవిం ।
వందే గణపతిం దేవం
నరవేషధరం గురుం ॥



అపీతకుచాంబ అరుణాచలేశ్వరుడుతో
భగవాన్ శ్రీరమణ మహర్షి